# బాలనందనం

ఆకెళ్ళ వెంకటసుబ్బలక్ష్మి



# ఆపన్నులకు ఆసరా.. మహిళలకు అభయ హస్తం



## ఆసరా లేని వారిని ఫించన్లతో ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం










వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తమ జీవనాన్ని కొనసాగించడానికి ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మస్థైర్యంతో బ్రతకడానికి చేయూతనిచ్చే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ఫించన్లు అందించి వారికి సామాజిక భద్రత కల్పించి వెన్నుదన్నుగా నిలిచింది. వృద్ధాప్యంలో మహిళలు నిర్లక్ష్యానికి గురి కాకుండా ఉండటానికి ఫించన్లు అందజేస్తోంది. స్వయం సహాయక సంఘాల ద్వారా 60 ఏళ్ళ వయస్సు నిండినవారు గరిష్ఠంగా రూ.2,200/- వరకూ ఫించన్లు అందుకోవడంతో వారికి వృద్ధాప్యం అంటే బెంగ లేకుండా పోయింది. ఇది దేశంలోనే అత్యంత ఆదర్శవంతమైన పథకంగా పేరుగాంచింది. ఈ పథకాల అమలు మెరుగుపరిచేందుకు స్మార్ట్ కార్డుల ద్వారా చెల్లించడంతో నేరుగా లబ్ధిదారులకే చెల్లించబడుతుంది.

**ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

### ఫించన్లు కార్యక్రమం అమలు

- వికలాంగులకు రూ.500 ఫించను
- మొత్తం 72 లక్షల మంది లబ్ధిదారులు
- 43 లక్షల మంది వృద్ధులకు ఫించన్లు
- 18.8 లక్షల మంది వితంతువులకు ఫించన్లు
- 8.84 లక్షల మంది వికలాంగులకు ఫించన్లు
- 1.44 లక్షల మంది చేనేత కార్మికులకు ఫించన్లు
- లక్ష మంది గీత కార్మికులకు ఫించన్లు
- రూ.1,574.92 కోట్ల ఫించన్ల చెల్లింపు
- ఫించన్లు స్మార్ట్‌కార్డుల ద్వారా చెల్లింపు
- ఎయిడ్స్ బాధితులకు చికిత్స కోసం ఫించను
- ఎయిడ్స్ బాధితులకై 2010-11 లో రూ.1932 కోట్ల బడ్జెట్ కేటాయింపు

### అభయహస్తం కార్యక్రమం అమలు

- 43 లక్షల మంది మహిళా సభ్యులు
- సభ్యులు జమ చేసిన సొమ్ము రూ.322.08 కోట్లు
- ప్రస్తుతం ఫించను పొందుతున్న వారు 3.8 లక్షలు
- గరిష్ఠంగా రూ.2,200/- వరకు ఫించను
- 14 లక్షల మంది కొత్త సభ్యులు
- అకాల మరణానికి గురైన 13,063 మందికి రూ.36.7 కోట్ల చెల్లింపు
- పథకంలోని సభ్యుల పిల్లలకు రూ.31.87 కోట్లు ఉపకారవేతన చెల్లింపు

Release Order No. 29/SOU/Advt.I/2011-12

జారీ చేసినవారు : సమాచార, పౌరసంబంధాల శాఖ

# బాల నందనం

1

# అమ్మవారి చీర!



# అమ్మవారి చీర!

రామాపురం ఒక చిన్న పల్లెటూరు. ఆ రామాపురంలో "గోగులమ్మ" అనే అమ్మవారిగుడి ఉంది. అమ్మవారికి ఆ గ్రామంలోని వారు ఒక్కొక్క ఏడాది ఒక్కో ఇంటివారు దశరాల్లో చీరకొని ఇవ్వటం ఆచారం.

శివయ్య అనే ధనవంతుడు, భార్య సూరమ్మ ఆ ఊరికి కొత్తగా వచ్చారు. గుడి పూజారి దశరా ఉత్సవాలు దగ్గర పడటంతో అన్ని ఇళ్ళవాళ్లు అప్పటికే అమ్మవారికి అనేకసార్లు చీర ఇవ్వటంతో క్రొత్తగా వచ్చిన శివయ్యని "అమ్మవారి చీర" కొనివ్వమని కోరారు. భార్యంటే లోపల భయంగా ఉన్నా ఊరి పెద్దల ముందు పరువు పోతుందని సరేనన్నాడు శివయ్య. భయం ఎందుకంటే సూరమ్మ పరమ గయ్యాళి. దానికితోడు అంత ధనమున్నా చెప్పరాని పిసినారి. శివయ్య అనుకున్నట్లే చీరకొనివ్వటానికి సూరమ్మ ఇష్టపడలేదు. కానీ శివయ్య ఈ ఊరిలో ఉండవలసిన వారిమి, ఊరివారితో సఖ్యతగా ఉండకపోతే బాగుండదు అని నచ్చ చెప్పటంతో బలవంతంగా



సరేనంది.

కానీ నాసిరకం చీర ఒకటి కొని తెచ్చింది. తమ తాహతుకు ఆ చీర ఇస్తే బాగుండదని, అందరు నవ్వుకుంటారని శివయ్య చెప్పినా వినలేదు.

దశరా వచ్చింది. ఆ చీర తీసికుని గుడికి వెళ్లారు దంపతులిద్దరూ సర్వాలంకార భూషితురాలయిన అమ్మవారికి పూజా కార్యక్రమం ముగిశాక చీర ఇవ్వమనీ అడుగగా సూరమ్మ చీర తీసి ఇచ్చింది.

చీర చూసి అందరూ ముసిముసిగా నవ్వుకోవటం చూసి తలకొట్టేసినట్లయింది శివయ్యకి. అందమైన పట్టు చీరతో, వంటెడు నగలతో అలంకరించబడి ఉన్న అమ్మవారి విగ్రహం మీద లాంచన ప్రాయంగా చీర చుట్టబెట్టి పూలు, గాజులు, పసుపు, కుంకుమ పెట్టి సూరమ్మకు తిరిగి ఇచ్చాడు పూజారి.

“ఇదేమిటి తిరిగి ఇచ్చేస్తున్నారు” అని అడిగింది. ఆశ్చర్యంగా సూరమ్మ.



“అందరికీ అంతేనమ్మా. అలా చీర ఇచ్చిన ఇంటికి శుభం అని, ప్రతి ఇంటికీ శుభం కలగాలని తప్ప అమ్మవారికి ఉంచెయ్యటానికి

కాదు. అమ్మకే కావలసినంత గుడి మాన్యం ఉంది. అమ్మవారి చీరలకి, నగలకీ కొదవే లేదు. ఇలా కట్టి ఇచ్చిన చీర ఆ ఇంటి ఆడవారు చిరిగే వరకూ కట్టాలి. అది వారికి సౌభాగ్యం, ఇంటికి శుభం అని అంటారు. మీరు కొత్తగా వచ్చారు కాబట్టి అయ్యగారికి, మీకుకూడ శుభం కలగాలని ఈసారి ఈ అవకాశం మీకు కలిగించారు ఊరివాళ్లు" అన్నాడు పూజారి.

సూరమ్మ మొహంలో నెత్తురు చుక్కలేదు. అందరూ ముసిముసిగా నవ్వుకోటం ఒక అవమానం అయితే, పనివాళ్లు కట్టేలాంటి చీర, చిరిగే వరకూ అంటే కొంతకాలమైనా తనలాంటి ధనవంతురాలు కట్టుకు తిరగటం, మరింత అవమానం, వివర్ణమయిన మొహంతో దణ్ణం పెట్టుకుంటున్న సూరమ్మకి వజ్రపు ముక్కు పుడకపై దీపం వెలుతురు పడగా ఆ కాంతిలో కళకళలాడుతున్న అమ్మవారి మొహం కూడ తగినశాస్తి జరిగిందన్నట్లు ముసిగా నవ్వుతున్నట్లు తోచింది.

– బుజ్జాయి



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2071**

* * *